క్లుప్తంగా

70 మందికి నేత్ర వైద్య సేవలు

నిజాంపట్నం: మండల కేంద్రమైన నిజాంపట్నంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి వారు రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 70 మందికి వైద్య సేవలు అందించగా వీరిలో 30 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జాయింట్ సెక్రటరీ దబ్బకూటి బసవరాజు, కమిటీ సభ్యులు చావలి కోటేశ్వరరావు, శంకర్ ఆసుపత్రి సభ్యులు నాగబాబు, బాజీ తదితరులు పాల్గొన్నారు.

హైందవ శంఖారావం సభను విజయవంతం చేయాలి



భట్టిప్రోలు: హిందూ దేవాలయాల రక్షణ కోసం నిర్వహిస్తున్న హైందవ శంఖారావం సభను విజయవంతం చేయాలని సమరసత సేవా ఫౌండేషన్ (ఎస్ఎస్ఎఫ్) మండల కన్వీనర్ వి.శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం ఎస్ఎస్ఎఫ్ మండల సర్వసభ్య సమావేశం స్థానిక వేణుగోపాలస్వామి దేవస్థానంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ హిందూ ధర్మ, దేవాలయాల రక్షణ, ఐక్యత కోసం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వచ్చే నెల 5న విజయవాడలో ఈ శంఖారావం సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 11న శౌర్య దివస్‌గా గీతా జయంతిని జరుపుకోవాలని, 14న సత్సంగాలు, 11, 26 తేదీలలో ఏకాదశి, నగర సంకీర్తన కార్యక్రమాలు, 14, 15 తేదీల్లో మార్గశిర పౌర్ణమి పురస్కరించుకుని అన్ని దేవాలయాల్లో సామూహిక హారతులు నిర్వహించాలని, ఈ నెల 16 నుంచి ధనుర్మాస మేలుకొలుపులు జరుపుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ, నిర్వాహకులు పి.వెంకటేశ్వరరావు, ఎం.రంగారావు, కేఎస్ ప్రసాద్, పి.నాగేశ్వరరావు, వి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సీహెచ్‌సీ వైద్యునికి స్వల్ప గాయాలు

వేమూరు: రెండు కారుల ఢీ కొనడంతో డాక్టర్ స్వల్ప గాయాలైనట్లు ఎస్ఐ రవి కృష్ణ తెలిపారు. పోలీసుల కథనం మేరకు వేమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్‌గా పని చేస్తున్న సమ్మెశెట్టి వెంకట శ్రీనివాసరావు శుక్రవారం సీహెచ్‌సీలో విధులు నిర్వహించేందుకు తెనాలి నుంచి వేమూరు వస్తున్నారు. జంపని గ్రామం మలుపు వద్ద వేమూరు నుంచి తెనాలి వెళ్లే కారు ఢీ కొట్టడంతో డాక్టర్‌కు స్వల్ప గాయాలైనట్లు ఆయన తెలిపారు. సమ్మెశెట్టి వెంకట శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి కృష్ణ తెలిపారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం

తెనాలిఅర్బన్: తెనాలి డబుల్ హార్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లెప్రో సొసైటీ సహకారంతో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న 10 మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున శుక్రవారం పాత ప్రభుత్వ వైద్యశాలలో అందజేశారు. ఈ సందర్భంగా లెప్రో సొసైటీ కో ఆర్డినేటర్ రాధిక మాట్లాడుతూ కుష్టు వ్యాధిగ్రస్తుల సంక్షేమానికి డబుల్ హార్స్ ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ డి.రమాదేవి, ఫైలేరియా ఎస్‌హెచ్ఐ రవికుమార్, లెప్రో సొసైటీ ప్రతినిధులు ఏపీ భాషా, రమణయ్య పాల్గొన్నారు.

మందుల దహనంపై విచారణ

తెనాలిఅర్బన్: తెనాలి సుల్తానాబాద్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో జరిగిన మందుల దహనంపై డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో అన్నపూర్ణ శుక్రవారం విచారణ జరిపారు. అర్బన్ హెల్త్ సెంటర్‌కు వెళ్లి దహనం చేసిన మందుల వివరాలు నమోదు చేసుకున్నారు. కాలపరిమితి ముగిసిన తక్కువ మోతాదులోని మందులను బయో వేస్ట్ సిబ్బందికి అందజేయకుండా వాటిని సిబ్బంది దహనం చేసినట్లు విచారణలో తేలినట్లు చెప్పారు. ఫార్మసిస్ట్‌కు మెమో ఇచ్చినట్లు తెలిపారు. ప్రథమ తప్పుగా భావించి చర్యలు తీసుకోకుండా వదిలేసినట్లు తెలిపారు. మరోసారి ఇలా జరగకుండా చూసుకోవాలని హెచ్చరించినట్లు పేర్కొన్నారు.

కాడి తగిలి వృద్ధుడి మృతి

వల్లభాపురం(కొల్లిపర): ఎడ్ల బండి కాడి తగిలి, బండి టైరు క్రింద పడి వృద్ధుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి వల్లభాపురంలో చోటు చేసుకుంది. దీనిపై స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం వల్లభాపురం గ్రామంలో యాదవపాలెంలో మాధవరావు (70) అనే వృద్ధుడు ఒంటరిగా జీవిస్తున్నాడు. ఇతను ఇంటి వద్ద నుంచి గ్రామంలో ప్రధాన కూడలికి వెళుతున్న సమయంలో పక్కనే వెడుతున్న ఎద్దులబండి బెదరడంతో కాడి తగిలి బండి టైరు క్రిందపడ్డాడు. స్థానికులు గమనించి వెంటనే 108 ద్వారా తెనాలి వైద్యశాలకు తరలించారు. అయితే మార్గమధ్యంలో అతను మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గతంలో భార్య అనారోగ్యంతో మృతి చెందగా ఒంటరిగా జీవిస్తున్నాడు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మృతుడు మాధవరావు సొంత గ్రామం హనుమాన్‌పాలెం అక్కడి నుంచి భార్య సొంత గ్రామమైన వల్లభాపురంలో కొని ఏళ్లుగా ఉంటున్నాడు.

అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయం



రేపల్లె పోలీసు స్టేషన్‌లో అంబేడ్కర్ వర్ధంతి



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సమాఖ్య సభ్యులు



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ ఈవూరి గణేష్



కర్లపాలెంలో ...



వేమూరులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు



ఇంటూరులో...



అమృతలూరులో ...

రేపల్లె రూరల్: అంటరానితనం, కుల నిర్మూలన కోసం నిరంతరం పోరాడి బడుగు, బలహీన వర్గాల హక్కులు సాధించిన అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయమని న్యాయవాది దారం సాంబశివరావు అన్నారు. భారతరత్న డాక్టర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా అంబేడ్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చిన్నతనంలోనే అంటరానితనాన్ని ఎదుర్కొని సమాజం నుంచి దాన్ని నిషేధించడంలో విజయం సాధించారన్నారు. స్వాతంత్ర్యం అనంతరం మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రిగా ఆయన సేవలు అజరామరం అన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘాల నాయకులు రమేష్‌రాంజీ, ప్రతాప్, జీవన్‌కుమార్, కుమార్‌బాబు, వెంకటేశ్వరరావు, పోతురాజు పాల్గొన్నారు. అదేవిధంగా మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు భాస్కరరావు, సభ్యులు వసంత్, రవీంద్రబాబు, ఫ్రాన్సిస్, ఝూకోబ్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని సర్కిల్ పోలీసు స్టేషన్‌లో అంబేడ్కర్ విగ్రహానికి ఎస్ఐ రాజశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలను యువత కొనసాగించాలి

వైఎస్సార్‌సీపీ రేపల్లె సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్

చెరుకుపల్లి: భారత రాజ్యాంగాన్ని లిఖించి ప్రజలకు హక్కులను కల్పించిన మహనీయుడు డాక్టర్ అంబేడ్కర్ అని వైఎస్సార్‌సీపీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్ పేర్కొన్నారు. అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని గుళ్ళపల్లిలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ బాటలు వేశారన్నారు. అటువంటి గొప్ప వ్యక్తి ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని నడుచుకోవాలని సూచించారు. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అంబేడ్కర్ స్ఫూర్తితోనే సమాజంలో అసమానతలు తొలగించేలా పాలన సాగించారని గుర్తు చేశారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి మండల దళిత నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, టీడీపీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా గూడవల్లి, నడింపల్లి, రాజవోలు, కావూరు గ్రామాల్లో గ్రామ నాయకులు, అంబేడ్కర్ యూత్ సభ్యులు అంబేడ్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో నాయకలు బగ్గారెడ్డి, కాంతారావు, ప్రతాప్, అరుణ్, ఇస్సాక్, ప్రసంగి, దళిత నాయకలు శ్రీధర్, చంద్రపాల్, విజయ్ కిషోర్, విజయ్‌రాజు, జనసేన మండల అధ్యక్షుడు సురేష్, టీడీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణ, అంబేడ్కర్ యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వేమూరు: భారత రాజ్యాంగ మహనీయుడు డాక్టర్ అంబేడ్కర్ అని వైఎస్సార్‌సీపీ నాయకుడు దొప్పలపూడి జ్యోతిబాబు అన్నారు. మండల కేంద్రంలో అంబేడ్కర్ వర్ధంతిని సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్లపాలెం: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ ఆశయాలు ఆదర్శవంతమైనవని అంబేడ్కర్ యువజన సేవా సమాఖ్య అధ్యక్షుడు పి.ధనుంజయ్, గౌరవ అధ్యక్షుడు ఎం.పరమానందకుమార్ చెప్పారు. అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా కర్లపాలెం ఐలాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి అంబేడ్కర్ యువజన సేవా సమాఖ్య సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సేవా సమాఖ్య సభ్యులు విజయరాజు, జక్రయ్య, పాలు, దాసు, ఇసాక్, పద్మారావు ఉన్నారు.

భట్టిప్రోలులో అంబేడ్కర్‌కు ఘన నివాళి

భట్టిప్రోలు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి పురస్కరించుకుని శుక్రవారం భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎంపీపీ దావూరి లలితకుమారి, ఎంపీడీవో ఎస్ వెంకట రమణలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండలంలోని పెదపులివర్రులో అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ లలిత కుమారి పూలమాలలు వేసి మాట్లాడుతూ విజయవాడలో గత ప్రభుత్వం నెలకొల్పిన 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహ భద్రత, ప్రతిష్ట కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమాలలో ఈవోపీఆర్డీ టి.ఉషారాణి, ఏవో సీహెచ్ జలజ, అంబేడ్కర్ యూత్, సంఘ పెద్దలు పాల్గొన్నారు. భట్టిప్రోలు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో చిన్నలు, పెద్దలు పాల్గొని అంబేడ్కర్‌కు నివాళి అర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు పెరికల శ్యామ్, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

అమర్తలూరు(వేమూరు): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ వర్ధంతిని నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గ్రామ సర్పంచ్ దేవమణి అన్నారు. అమర్తలూరు మండలంలోని ఇంటూరు గ్రామంలో శుక్రవారం అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లాయర్ గుమ్మడి రవిరాజా, యూత్ అధ్యక్షులు సంకే రమేష్, మాజీ మండల ప్రెసిడెంట్ నత్తల కిషోర్, మాజీ సర్పంచ్ బుట్టి మోషే, కంభం సామియేలు, పరిచర్ల నాగరాజు పాల్గొన్నారు.

అమృతలూరులో అంబేడ్కర్‌కు

అమృతలూరు(భట్టిప్రోలు): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి పురస్కరించుకుని శుక్రవారం అమృతలూరులో ఆయన విగ్రహానికి జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయురాలు దుర్గా భ్రమర సూరిశ్రీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమ సమాజానికి అంబేడ్కర్ చేసిన కృషి అనిర్వచనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. కంభం గిరి, దేవరపల్లి శివరామ ప్రసాద్, కొండమూరి కృష్ణమూర్తి, కట్టుపల్లి నాగరాజు, గరిగపాటి జాని, జ్యోతుల కోటేశ్వరరావు పాల్గొన్నారు.



భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో...



భట్టిప్రోలులో అంబేడ్కర్ వర్ధంతి

అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకుపోదాం

మాజీ డిప్యూటీ స్పీకర్ కోన



అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి

బాపట్ల: డాక్టరు బి.ఆర్.అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకుపోవాలని మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పేర్కొన్నారు. అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ నేడు ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా తమ హక్కులను అనుభవిస్తున్నారంటే అంబేడ్కర్ రాజ్యాంగ ఫలితమేనన్నారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందే విధంగా కృషి చేయాలని అంబేడ్కర్ ఏవిధంగా భావించారో అందుకు అనుగుణంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన కొనసాగిందన్నారు. ప్రతి పేదవాడి గుండె చప్పుడుగా సంక్షేమ ఫలాలను నేరుగా ఇంటికే అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, కాగిత సుధీర్‌బాబు, నాయుకులు వడ్డిముక్కల డేవిడ్, కొక్కిలిగడ్డ చెంచయ్య, జోగి రాజా, గవిని కృష్ణమూర్తి, ఆట్ల ప్రసాదరెడ్డి, ఇనగలూరి మాల్యాద్రి పాల్గొన్నారు.

భూ వివాదాల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహదం



మాట్లాడుతున్న భట్టిప్రోలు తహసీల్దార్ మేకా శ్రీనివాసరావు



తూర్పుపాలెం రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న చెరుకుపల్లి తహసీల్దార్



కుచ్చెళ్లపాడు రెవెన్యూ సదస్సులో వేమూరు తహసీల్దారు సుశీల



రైతుల నుంచి అర్జీలు తీసుకుంటున్న డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవి

ఓలేరు(భట్టిప్రోలు): భూ వివాదాల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ మేకా శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం భట్టిప్రోలు మండలం ఓలేరు, కన్నెగంటివారిపాలెంలో ఈ సదస్సులు జరిగాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ భూ వివాదాల పరిష్కారానికి, 22ఏ, ఫ్రీ హోల్డ్, భూ ఆక్రమణలకు సంబంధించిన ఫిర్యాదులను ఈ సదస్సుల్లో స్వీకరించనున్నట్లు తెలిపారు. అలాగే అర్జీలు తీసుకోవడంతో పాటు ఆర్టీజీఎస్ వెబ్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో భూ వివాదాలకు సంబంధించి 7, మరో ఒక సమస్యకు సంబంధించి అర్జీ అందినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బి.వేణుగోపాల్, సర్పంచ్ మేరుగ రంగారావు, ఉప సర్పంచ్ ప్రవీణ్, ఏవో జి.మీరయ్య, దేవదాయ శాఖ మండల ఇన్‌చార్జ్ దీవి వేంకటప్పాచార్యులు, పంచాయతీ కార్యదర్శి మాంప్లీ నాయక్, ఆర్ఐ ఫణికుమార్, వీఆర్వో లంకె సురేష్, గ్రామ పెద్దలు గొట్టుముక్కల సాంబశివరావు, పరుచూరి రమేష్ పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

చెరుకుపల్లి: భూ సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించటం జరుగుతుందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సీహెచ్ పద్మావతి అన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మీ భూమి-మీ హక్కు పేరుతో ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందన్నారు. డిశంబర్ 6వ తేదీ నుంచి జనవరి 8 వరకు ఈ సదస్సులు జరుగుతాయని తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం ఆరేపల్లి, తూర్పుపాలెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో ఆరేపల్లి పంచాయతీలో 5, తూర్పుపాలెం పంచాయతీలో 8 అర్జీలు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రణయ్ (జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి) రేపల్లె నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ మత్తి భాస్కరావు, వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

కుచ్చెళ్లపాడు(వేమూరు): ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తహసీల్దారు సుశీల అన్నారు. వేమూరు మండలంలోని కుచ్చెళ్లపాడు గ్రామ సచివాలయం వద్ద రెవెన్యూ సదస్సు శుక్రవారం నిర్వహించారు. ప్రజలు నుంచి వచ్చిన అర్జీలు తీసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దారు సుశీల మాట్లాడుతూ రైతులు, గ్రామంలోని ప్రజలు సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకొని రావలెనాని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

కర్లపాలెం: రైతుల భూముల సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని కర్లపాలెం డిప్యూటీ తహసీల్దార్ కె.శ్రీదేవి చెప్పారు. బుద్ధాం గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ రైతుల నుంచి మొత్తం 5 అర్జీలు అందాయని వాటిని త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో వీఆర్వో సుబ్రమణ్యం, సర్వేయర్ శ్రీరామమూర్తి, రైతులు పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెం మండలంలో...

రైతులు రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలని పిట్టలవానిపాలెం తహసీల్దార్ మెహర్‌కుమార్ చెప్పారు. అల్లూరు గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు జరిగింది. రెండు అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్వో వెంకటరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సావిత్రమ్మ దాతృత్వం ఎనలేనిది

ఎన్ఆర్ఐ కోటా సుబ్రహ్మణ్యం



సావిత్రి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎన్ఆర్ఐ కోటా సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు

రేపల్లె రూరల్: విద్యార్థులకు విద్యను అందించాలన్న లక్ష్యంతో సావిత్రమ్మ సంకల్ప సిద్ధితో ఏర్పడిన పాఠశాలను మరింత అభివృద్ధి చేయాలని ఎన్ఆర్ఐ కోటా సుబ్రహ్మణ్యం (యుఎస్ఏ) అన్నారు. మహానటి సావిత్రి జయంతి సందర్భంగా మండలంలోని వడ్డివారిపాలెం గ్రామంలోని శ్రీమతి సావిత్రి గణేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో, సమీప గ్రామాలలో ఎటువంటి పాఠశాలలు లేక, చదువుకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితుల్లో సావిత్రమ్మ పాఠశాలను ఏర్పాటు చేసి విద్యాదాతగా మారారన్నారు. పాఠశాలలో నూరుశాతం ఫలితాలు సాధిస్తుండటం తీరంలో గర్వించదగ్గ విషయమన్నారు. పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన బస్సు రవాణా నిర్వహణకై నెలకు రూ.70 వేల చొప్పున రెండు సంవత్సరాలు అందించటం జరుగుతుందని హామీనిచ్చారు. ఈ సందర్భంగా సావిత్రి చిత్రపటానికి, పాఠశాల ఆవరణలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దాత కోటా సుబ్రహ్మణ్యంను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. గ్రామ పెద్దలు, గ్రామస్తులు గ్రామానికి, సావిత్రమ్మకు ఉన్న బంధాన్ని గుర్తు చేసి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం బి.మాధవి, పీఎంసీ చైర్మన్ గాడికోయి రామకృష్ణ, సర్పంచ్ వడ్డి లక్ష్మీ లక్ష్మీజీ, గ్రామ పెద్దలు వడ్డీ హనుమంతరావు, బస్సు మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ తులం రమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలి



అంబేడ్కర్, రాజశేఖర్ రెడ్డి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న వరికూటి తదితరులు

చుండూరు(వేమూరు): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యతతో పని చేయాలని నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు అన్నారు. చుండూరు మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో చుండూరు మండల వైఎస్సార్‌సీపీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం నిర్వహించారు. భారత రాజ్యాంగ దాత అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి, దివంగత నేత రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వరికూటి అశోక్‌బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 5 నెలలయినా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. పార్టీలో నాయకుల మధ్య విభేదాలు పక్కన పెట్టి వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు. సమావేశానికి వచ్చిన నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో చుండూరు మండల పార్టీ అధ్యక్షులు రాఘురామి రెడ్డి, సర్పంచ్ వుయ్యూరి అప్పిరెడ్డి, ఎంపీపీ జాలాది రూబేను, మాజీ జెడ్పీటీసీ గాదె శివరామకృష్ణరెడ్డి, కొండ శివప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దాట్ల మోహన్ రెడ్డి, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, సుబ్బారెడ్డి, భాస్కర్, శ్రీనివాసరరావు, నాగేశ్వరరావు, ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, లవకుమార్, మేరీసుబాబు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

తెనాలిరూరల్: తెనాలి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శుక్రవారం విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టం సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ న్యాయవాదులకి ఇబ్బందులు గురిచేసేలా ఉందని దానిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ తీసుకొచ్చిన న్యాయవాదుల హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ లోపబూయిష్టంగా ఉందని ఇతర రాష్ట్రాల కంటే భిన్నంగా ఎక్కువ మొత్తాన్ని పాలసీ రూపంలో న్యాయవాదుల నుంచి వసూలు చేసేదిగా ఉందన్నారు. ఈ రెండు చట్టాల్ని వెంటనే రద్దు చేయాలని విధులు బహిష్కరించినట్టు తెలిపారు. ఈ చట్టాలను వెనుక్కు తీసుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని రోజులపాటు ఉద్యమాన్ని తీవ్రతరం చేసి నిరాహార దీక్షలకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బేతాళ ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి హరిదాస్ గౌరీ శంకర్, మధిర సురేష్, గుంటి సురేష్ కుమార్, కొండయ్య, కిషోర్ కుమార్, అబ్రహం లింకన్, దుర్గాప్రసాద్, తలతోటి సుధాకర్, కనపర్తి మధుకర్, గుమ్మడి రవి రాజ్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వృద్ధుడి మృతి

తెనాలిరూరల్: స్థానిక మున్సిపల్ మార్కెట్ ఎదుట వృద్ధుడి అనార్యోంతో మృతి చెందాడు. సమాచారం అందుకున్న వన్‌టౌన్ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతుడిని కొల్లిపర మండలం అన్నవరం గౌడ కాలనీకి చెందిన జన్ను సాంబశివరావు (65)గా గుర్తించారు. మార్కెట్ ఎదుట ఉన్న గాంధీ విగ్రహం వద్దుడు మృతి చెంది పడి ఉన్నాడు. మృతదేహాన్ని బంధువులకు బంధువులకు అప్పగించారు. అనారోగ్య సమస్యలతో మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు.

నెహ్రూనికేతన్ కాలేజీ క్రీడాపోటీలు

తెనాలి: స్థానిక బోసురోడ్డులోని నెహ్రూ నికేతన్ జూనియర్ కళాశాలలో శుక్రవారం సాయంత్రం అంతర కళాశాల క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి. మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ దాసరి ఈ పోటీలను ప్రారంభించారు. నాలుగురోజులు జరిగే పోటీల్లో తొలిరోజున బాలురకు వాలీబాల్, బాలికలకు 'సెలెక్ట్ ది కోంచ్' ఆటలను జరిపారు. చదువు, మార్కులతోపాటు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కోసం కాలేజీలో ఏటా క్రీడాపోటీలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. బాల్యం నుండే క్రీడల్లో ఆసక్తిని కల్పించి, ఆసక్తి కలిగిన క్రీడల్లో శిక్షణనిస్తే మంచి ఫలితాలను సాధిస్తారని చెప్పారు.

వసతి గృహానికి ఆర్వో ప్లాంటు వితరణ

తెనాలి: డాక్టర్ బాబాసాహెచ్ వర్ధంతి రోజున భారతీయ స్టేట్‌బ్యాంక్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సామాజిక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకులు వసతిగృహంలో చదువుతున్న విద్యార్థులకు బ్యాంక్ మేనేజ్‌మెంట్ సహకారంతో మంచినీళ్ల ఆర్‌ఓ, 50 కుర్చీలు, అయిదు బీరువాలు అందజేశారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.సునీల్ మేడికొండ మాట్లాడుతూ అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని సూచించారు. బ్యాంకు సహకారంతో అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ వీవీ జగదీష్‌కుమార్ మాట్లాడుతూ భారతీయ స్టేట్‌బ్యాంక్ ప్రజలకు ఆర్థిక సేవలనే కాకుండా సమాజ అవసరాల కోసం సహాయం చేస్తోందని తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ ఐ.నిరీక్షణరావు, సంఘ కోశాధికారి డి.విజయ్, ఉపకార్యదర్శి టి.చందన, గుంటూరు జోన్ కార్యదర్శి కె.ప్రదీప్, వి.శ్రీనివాసనాయక్, హెచ్ఆర్ మేనేజరు తిరుమలేశ్వరరావు పాల్గొన్నారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.